నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
బుధవారం 20 ఆగస్టు 2025 - పేజీలు 8







# పేదల సంక్షేమం కోసమే.. ప్రభుత్వం కృషి

- సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి
- సేవతో తృప్తి. సాయంతో సంతృప్తి
- టీడీపీతోనే మహిళలకు అందలం
- ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరుతో పథకం తెస్తాం
- 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా
- పీ4 అమలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయం పేదలను దృష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..''పేదరిక నిర్మూలన ఎన్టీఆర్ సిద్ధాంతం. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని భావించే సిద్ధాంతాన్ని బలంగా నమ్మి పరిపాలన చేస్తున్నాం. అందుకే ప్రతినిత్యం పేదల కోసమే ఆలోచన చేస్తున్నాం. పేదల అభ్యున్నతికే నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చింది. ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం. సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ఇటీవలే ఓ అజ్ఞాత భక్తుడు తాను స్థాపించిన కంపెనీ

మిగతా 3వ పేజీలో

## అబద్ధాలు, అసత్యప్రచారాలకు కేరాఫ్‌గా జగన్, వైసీపీ

### మెగా కిసాన్ మేళా ప్రారంభంలో అచ్చెన్నాయుడు, జీవీ, కన్నా ధ్వజం

### వినుకొండలో మెగా కిసాన్ మేళాలను ప్రారంభించిన అచ్చెన్నాయుడు, జీవీ









**వినుకొండ మేజర్ న్యూస్ :** రైతుల సాగు మెళకువలు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన మెగా కిసాన్ మేళా వేదికగా వైకాపా విమర్శలనూ గట్టిగా తిప్పికొట్టారు .కూటమి ప్రభుత్వం ప్రముఖులు. ప్రజలు 151 నుంచి 11 స్థానాలకు పడేసినా బుద్ధి తెచ్చుకోకుండా అంతులేని అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్, వైకాపా కేరాఫ్‌గా మారారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి మండిపడ్డారు. ఫేక్ వీడి యోలు, తప్పుడు సమాచారంతో రాజధాని అమరావతిపై ఇకనైనా విషం చిమ్మడం మానక పోతే రాష్ట్ర ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. వినుకొండ మార్కెట్ యార్డులో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మెగా కిసాన్ మేళా జరిగింది. చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు ఈ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, బ్యాంకింగ్ సేవలు తదితర రంగాలకు చెందిన 150 స్టాళ్లు ఏర్పాటు చేశారు. శాస్త్రవేత్తలు రైతులకు పంటల రక్షణ, అధిక దిగుబడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉద్యాన పంటల పెంపకం, డెయిరీ, పౌల్ట్రీ, చేపలు, గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాల్లో లాభాలు సాధించే మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు తెలుగుదేశం పార్టీ 43 ఏళ్ల చరిత్రలో అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ ప్రజల కోసం పని చేసిందన్నారు. కానీ 2019లో ఒక దుర్మార్గుడు తప్పుడు హామీలిచ్చి సీఎం అయ్యాక తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని జగన్ నాటి అరాచక పాలనపై చురకలు వేశారు. గతేడాది ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్,

మిగతా 3వ పేజీలో

# కమిషనర్‌ను సన్మానించిన పురపాలక సిబ్బంది



**మాచర్ల మేజర్ న్యూస్ :** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా ఉత్తమ కమిషనర్ గా అవార్డు పొందిన డి.వేణుబాబును మాచర్ల పురపాలక సంఘ రెవెన్యూ సిబ్బంది, ఆర్వో, ఆర్. ఐ, ఆఫీసు సిబ్బంది కమిషనర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ డి వేణుబాబు మాట్లాడుతూ మాచర్ల పురపాలక సంఘ అభివృద్ధికి నాతో పాటుగా నాతోటి సహచర సిబ్బంది కృషి కూడా ఉందని అన్నారు. రాబోవు రోజులలో కూడా అందరం కలిసి ఒక యూనిటీగా పని చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంను మర్యాదపూర్వగా కలిసిన హరిబాబు నాయుడు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

అమరావతి వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు నాయుడు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు జిల్లాలో రైతు సోదరులకు అండగా ఉండేందుకు డీసీఎంఎస్ ద్వారా చేపడుతున్న పలు అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్ లో రైతన్నలకు సాయంగా గుంటూరు జిల్లాకు అధిక మొత్తంలో యూరియా,డీఏపీ ఎరువులను కేటాయింపులు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులను సీఎం కి కూలంకషంగా వివరించారు. ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ అద్భుతమైన పనితీరు కనబరుస్తూ తెలుగుదేశం పార్టీ ని మరియు ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనంతరం వడ్రాణం ఉద్భవ్ నాయుడు చేతులమీదుగా ముఖ్యమంత్రి కి జ్ఞాపికను హరిబాబు అందజేశారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

కృష్ణా నదిలో వరద ఉధృతి కొనసాగుతోంది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీకి ప్రస్తుతం 3.91లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇవాళ సాయంత్రం లేదా బుధవారం నాటికి ఇన్‌ఫ్లో 6 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉంది. బ్యారేజీ 69 గేట్లు ఎత్తి పూర్తి స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



# నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

**– రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు. 200యూనిట్ల ఉచిత విద్యుత్తుపై నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నగరంలోని నాయీబ్రహ్మణ కమ్యూనిటీ హాలు నుంచి శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం వరకు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. నాయీ బ్రహ్మణులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృత్తి ఆధారిత వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా కల్లుగీత కార్మికులు, నాయీ బ్రాహ్మణులు, చేనేత కార్మికుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణులు నిర్వహి స్తున్న సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఎండోమెంట్ పరిధిలోని దేవాలయాల్లో పనిచేస్తున్న వారికి నెలవారీ వేతనాన్ని రూ.25వేలకు పెంచడం వంటి చర్యలతో నాయి బ్రాహ్మణుల జీవితాలలో వెలుగు నింపారని కొనియాడారు. బీసీలకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు, నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నా సూపర్ సిక్స్ తో పాటు అన్ని పథకాలను 100 శాతం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నాయీ బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ. 20 వేల నుంచి రూ. 25 వేలకు పెంచడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి దేవాదాయ శాఖ జీవో నెంబర్ 130 ఇప్పటికే ఉత్తర్వులు విడుదల చేసినట్లు చెప్పారు. 6 A కేటగిరి దేవాలయాల్లో కేశఖండన చేస్తున్న 44 దేవాలయాలకు ఈ జీవో అమలు కానుందన్నారు. అన్ని దేవాలయల్లో నియమించే కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే డోలు –సన్నాయి వాయించే దేవాలయాల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని సర్కులర్ కూడా జారీ చేసినట్లు తెలిపారు. మొదటి నుంచి మంత్రి నారా లోకేష్ నాయీ బ్రహ్మణుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గంలో నాయీ బ్రాహ్మణులకు సొంత నిధులతో 200 సెలూన్ కూర్చీలు ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, వల్లూరి శివయ్య, ఆకునూరి ఉమామహేశ్వరరావు, తెంపల్లి దుర్గారావు, కొక్కిరిపాటి పూర్ణచంద్రరావు, ఊట్ల దుర్గమల్లేశ్వరి, వాకా మాధవ రావు, పందేటి తిరుపతయ్య, ఆకునూరి కరుణ తదితరులు పాల్గొన్నారు.


# రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న వైసీపీ

**– రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శ**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులు, ఆ పార్టీ అనుబంధ మీడియా సంస్థలు, సాక్షి మీడియా, వైసీపీ సోషల్ మీడియా నడుపుతున్న వ్యక్తులు ఏమాత్రం సిగ్గు, శరం, లజ్జ, మానం లాంటివి వదిలేసి బరితెగించి అబద్ధాలు, దుష్ప్రచారాలు ప్రచారం చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... అమరావతిలో రూ.52 వేల కోట్లతో జరుగుతున్న నిర్మాణాలను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడో వాగులు పొంగిన దృశ్యాలను అమరావతితో కలిపి బ్లూ మీడియా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తోందని మండిపడ్డారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు వైసీపీ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారని, సొంత మీడియాతో అమరావతి రాజధానిపై నిత్యం విషం చిమ్ముతున్నారని, అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లు... జగన్ తెరవెనుకుండి వరద భయాన్ని ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు. విజయవాడ, పొన్నూరు మునిగిపోయిందని బులుగు మీడియా ప్రచారం చేస్తుందని, ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే దానిపై రాద్ధాంతం చేస్తున్నారని, బ్యారేజ్‌లో 69 గేట్లు బాగానే పనిచేస్తున్నాయని అన్నారు. 400 ఏళ్ల చరిత్ర గల హైదరాబాదే చిన్నపాటి వర్షానికి అతలాకుతలం అవుతుంటే... సముద్ర మట్టానికి అత్యంత దగ్గరగా ఉండే అమరావతిలో చిన్నపాటి వర్షం కురిస్తే.. ఆ వర్షానికే అమరావతి మునిగిందని జగన్ చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ తన సొంత ఇంటిని తాడేపల్లిలో కట్టుకున్నాడని.. తాడేపల్లిలో జగన్ ఇల్లు మునిగిందా అని సూటిగా ప్రశ్నించారు. ధైర్యం ఉంటే అమరావతి వచ్చి సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చూసి వెళ్లాలని జగన్ అండ్ కోకు సవాల్ విసిరారు. ఏపీవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్న అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2 పథకాలతో పాటు విద్య పథకాల ద్వారా కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణే జగన్ అసహనానికి కారణమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి సంక్షేమ పథకాలను చూసి జగన్ అండ్ కో ఓర్వలేక పోతున్నారని, సూపర్ సిక్స్‌లోని హామీలు అద్భుతంగా అమలౌతున్నాయని మోహనకృష్ణ పేర్కొన్నారు. కడప 'మా అడ్డా' అని చెప్పుకునే జగన్ కు ఎదురు దెబ్బ తిగిలింది. పులివెందుల వారి జాగీరనుకున్నారు.. జడ్పీటీసీ ఎన్నికల్లో పులివెందుల ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పారు. పులివెందుల ప్రజానీకం వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కకుండా చేశారు. జగన్‌కు ప్రజలపట్ల ఏమాత్రం గౌరవం లేదు, దేశం పట్ల భక్తి భావాలు లేవు. ఆయనకు ఎప్పుడు చూసినా స్వార్థం, కుట్రలు–కుతంత్రాలు, విధ్వంసకాండ మాత్రమే కావాలి. కూటమి ప్రభుత్వానికి రోజురోజుకీ జనాల్లో పెరుగుతున్న ఆదరణ... చూసి తట్టుకోలేకపోతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై రాజద్రోహం కేసులు నమోదు చేయాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# వివేకా కుమార్తె, అల్లుడిపై పెట్టిన కేసులను క్వాష్ చేసిన సుప్రీం కోర్టు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్‌సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతో పాటు రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది.

సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. "నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయి" అని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ.."నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు సాక్ష్యాలున్నాయి'' అని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

# ఫౌండేషన్ శిక్షణలో భాగంగా చేబ్రోలు మండలంలో పర్యటించిన ఎంపీడీవో

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** కొత్తగా నియమితులైన మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్లు ఫౌండేషన్ శిక్షణలో భాగంగా మంగళవారం క్షేత్ర పరిశీలన కోసం చేబ్రోలు మండలంలో పర్యటించారు. ఈ సందర్శనలో మండల కేంద్రమైన చేబ్రోలు, వడ్లమూడి గ్రామాల్లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారని చేబ్రోలు ఎంపీడీవో ఎ ఉమాదేవి తెలిపారు . అనంతరం వడ్లమూడి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు దగ్గర ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి బి వెంకట నాగ సాయి కుమార్ పాల్గొన్నారు . సందర్భముగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ఎంపీడీవోలు పనిని సమర్థవంతంగా చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం, దృక్పథాన్ని పొందడానికి ఈ ఫౌండేషన్ శిక్షణ ఉపయోగించు కోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రామాల అభివృద్ధి సమర్థవంతమైన శానిటేషన్ తోనే ముడిపడి ఉందని అన్నారు. ఈ క్షేత్ర పర్యటన ద్వారా



మరింత అవగాహన పెంచుకోవాలని కోరారు. పారిశుద్ధ్యం పంచాయతీల ప్రధాన లక్ష్యం అని, ఇందుకు గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి ఘన వ్యర్థాల సేకరణ వాటి నిర్వహణ ఒక నిరంతర అధ్యయనమని పేర్కొన్నారు. ఇల్లు, దుకాణాలు, బజార్లు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, మురుగు కాలువలు మొదలైన ఏ ఇతర ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా, గ్రామంలో మరెక్కడ చెత్త డంపు చేయకుండా హరిత రాయబారం ద్వారా చెత్త సేకరించి దానిని వేరు చేసి, తడి చెత్తను సేంద్రీయ ఎరువుగా, పొడి చెత్తను షెడ్డు ద్వారా విక్రయించటం లేదా రీసైకిల్ చేసి సంపద సృష్టించడమే ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్ర లక్ష్యమని వివరించారు . దీనికి సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారులు 10 సూత్రాలను ఏర్పాటు చేశారు . ప్రతి ఒక్క పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది వీటిపై అవగాహన పెంచుకొని పూర్తి అవగాహన కలిగి ఉండాలని లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రతి పంచాయతీ కార్యదర్శి విధిగా నిర్వహించాల్సిన 10 ప్రశ్నలు వాటి కార్యచరణ వివరాలను డిపిఆర్సి రిసోర్స్ పర్సన్‌లు అనురాధ, నిరంజన్ చదివి వివరించారు . ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వడ్లమూడి లో డిపిఓ డిఎల్పిఓ శిక్షణ ఉమ్మడి 5 జిల్లాల ఎంపీడీవోలు కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో గుంటూరు ప్రకాశం నెల్లూరు కృష్ణ ఉమ్మడి జిల్లాలలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్, చేబ్రోలు, వడ్లమూడి పంచాయతీ కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, జి.సుభాష్ చంద్రబోస్, ఎంసిఓఎస్‌బిఎం జి.ప్రసాద్ పాల్గొన్నారు.

# డ్రెయినేజీ వ్యవస్థ మెరుగు పరుస్తాం : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. స్థానిక బైపాస్ వద్ద డ్రైనేజీ వ్యవస్థను బుధ వారం ఎమ్మెల్యే పరిశీలించారు. గుంటూరు నుంచి వచ్చే నాలుగు డ్రైనేజీల నీరు గుంటూరు బైపాస్ వద్ద సరైన ప్రవాహం లేక పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. స్థానికులు ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకురావడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. గుంటూరు నుంచి వచ్చే మురుగు నీటి ప్రవాహానికి బైపాస్ దాటి వెళ్లేందుకు కేవలం వంతెన మాత్రమే నిర్మించాలని తెలిపారు. దీనిని మార్చే విషయంపై నేషనల్ హైవే అథారిటీ అధికారు లతో సంప్రదిస్తామని తెలిపారు. ఇప్పటికే గుంటూరు నగరం లోని డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు. మొండిగేటు వద్ద అదనపు వెంట్ వే నిర్మాణాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. గత ఐదేళ్లలో చిన్న చినుకు పడితే అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యేవని తెలిపారు.



# పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ. 140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని తిరుమల వెంకన్నకు ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున విరాళం ఇచ్చినా.. తన పేరు బయటకు తీసుకురావద్దని కోరారు. ఇలా కొంత మంది తమకు తోచిన రీతిలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా.. రాని తృప్తి, సంతృప్తి పేదలకు సేవ చేసినా.. సాయం చేసినా కలుగుతుంది.

**చెప్పడమే కాదు... చేసి చూపిస్తున్నాను.**

'నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మానవత్వం ఉన్న మనుషులుగా బతకాలి. చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలి. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. అందుకే సమాజం కోసం పని చేయాలని కోరుతున్నాను. పీ4 అమలు విషయంలో ఇకపై ప్రతి రోజూ మానిటరింగ్ ఉంటుంది... మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఆదాయంతో పాటు పేదలకు సేవ చేయాలనే తపన ఉండాలి**

పేదలకు సేవ చేయాలన్నా... సంక్షేమం అందించాలన్నా... సంపద సృష్టించాలి. ఆదాయాన్ని తీసుకురావాలి. పేదలకు మేలు చేయాలనే మనస్సు ఉండాలి. అప్పుడే సంక్షేమం అందివ్వగలం. ఏ





రాష్ట్రం అమలు చేయని విధంగా పెద్ద ఎత్తన సంక్షేమం అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నాం. సంపదను సృష్టికి కృషి చేస్తున్నాం. సంపద సృష్టించి.. ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం మాది. ఈ నెలలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి నెలా ఇచ్చే పెన్షన్లు ఇచ్చాం, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం. తల్లికి వందనం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేశాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశాం. ఆడబిడ్డలతో సహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలి...ఉద్యోగం, ఉపాధి పొందాలి. ఉపాధి నిమిత్తం వెళ్లే ఆడబిడ్డలకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇలాంటి ఎన్నో పథకాలు పేదలకు అందించాలంటే దూరదృష్టి కావాలి. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించాం. విజన్ 2020 రూపొందిస్తే ఆనాడు అందరూ విమర్శించారు. కానీ ఆనాడు నేను చెప్పిన దానికంటే.. తెలంగాణ, హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు విజన్ 2047 రూపొందించాం. 2047 పెద్ద దూరం లేదు 22 ఏళ్లు మాత్రమే ఉంది. ఈ ప్రణాళికలు నిజం కావాలంటే... ప్రభుత్వాల్లో కంటిన్యూటి ఉండాలి. ప్రస్తుతం హెచ్‌సీఎల్ వంటి సంస్థ గన్నవరంలో 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. 2019లో ప్రభుత్వం కొనసాగిఉంటే...మరింత మందికి ఉద్యోగాలు ఇచ్చేది..ఉపాధి చూపించేది. అందుకే అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు." అని చంద్రబాబు చెప్పారు.

**ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని**

"ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం. పేద ప్రజల కోసం.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు సౌదీ ఆరేబియాకు చెందిన తెలుగువారు ముందుకు వచ్చాయి. వారితో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన ప్రతినిధులు భావోద్వేగానికి గురయ్యారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో కృష్ణా జిల్లావాసి పావని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అలాగే కుప్పంలో తాను దత్తత తీసుకున్నదానికి సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ముఖ్యమంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవి కుమార్, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంతులేని అబద్ధాలు, అసత్యప్రచారాలకు కేరాఫ్‌గా జగన్, వైసీపీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ పిలుపు మేరకు కూటమి గెలిచి 164 సీట్లు సాధించిందన్న ఆయన ఈ విజయం కార్యకర్తల త్యాగ ఫలితమని కొనియాడారు. ప్రధాని మోదీ నేతృత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రానికి ఊహించలేనంత సాయం అందిస్తోందన్న అచ్చెన్న అబద్ధాల మీద పుట్టిన పార్టీ, అబద్ధాల నాయకుడు జగన్ ఇప్పుడు కూడా అదే దుష్ప్రచారాలు కొనసాగిస్తు ఉండడం విచారకరమన్నారు. ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే త్వరలో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర రైతులు ఆర్థిక ప్రగతిలో నెంబర్‌వన్‌గా ముందుకు వెళ్లాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు. అందుకే ఉద్యాన పంటలకు పెద్దఎత్తున రాయితీలు ఇస్తున్నామ ని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు ఎకరానికి రూ.57 వేల రాయితీ, పండ్ల తోటలకు ఎకరానికి లక్ష వరకు రాయితీ ఇస్తూ రైతుల ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వైసీపీ పెట్టిన బకాయిలను చెల్లించడంతో పాటు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నారన్నారు. ఇందుకు పూర్తి విరుద్ధంగా అయిదేళు పాలించి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కార్చుతున్న జగన్‌రెడ్డి నిజానికి రైతు ద్రోహి, శత్రువని మండిపడ్డారు. వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, జగన్ పాలనలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండోస్థానంలో నిలిచిందన్నారు. రైతులకు కనీసం పంటల బీమా చెల్లించలేని అసమర్థుడు జగన్ అని ధ్వజమెత్తారు. అయినా ఇప్పటికీ దుర్మార్గపు విమర్శలు, దుష్ప్రచారాలు చేస్తున్నారని, సాక్షి పత్రిక, ఛానెల్‌తో పాటు జగన్‌కి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే పరిపాటిగా మారిందన్నారు. నాడు పులిచింతల గేట్లకు గ్రీజు పెట్టడం చేతగాని దద్దమ్మలు, గుండ్లకమ్మ గేట్లకు మరమ్మతులు చేయించడం చేతగాని అసమర్థులు ఇప్పుడు ప్రకాశం బ్యారేజీ వద్ద ఒక్కగేటు మొరాయిస్తే బ్యారేజీ కొట్టుకు పోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగి పోయిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికైనా దుష్ప్రచారాలు ఆపాలని లేకపోతే ప్రజలు వైసీపీ నాయకుల వీపులు విమానం మోత మోగిస్తారని మండిపడ్డారు. కొండవీటి వాగు వద్ద కాస్త నీళ్లు వస్తే ఫేక్ వీడియోలు తెచ్చి అమరావతి మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వినుకొండ, పల్నాడు ప్రాంతంలో పశు సంపద ఎక్కువగా ఉందన్న చీఫ్‌విప్ జీవీ ఈ ప్రాంత అవసరాల కోసం వెటర్నరీ కాలేజీ ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడిని కోరారు. వినుకొండ ప్రాంతంలో చేపల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారని, రొయ్యల చెరువులు కూడా ఉన్నాయని, వారందరికీ విద్యుత్ రాయితీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 14 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, వారందరికీ రాయితీలు వచ్చేలా చూడాలని కోరారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఈ మేళాను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఐదేళ్లు జగన్ పాలనలో ప్రజలు రాక్షసపాలన అనుభవించార న్న ఆయన ఇప్పుడు రాష్ట్రం డబుల్ ఇంజిన్ సర్కార్ కింద శాంతి భద్రతలతో పాటు అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమాంతరంగా పొందుతోందన్నారు. రాష్ట్రంలో 2014%-%19 మధ్యలో ఇచ్చిన సంక్షేమం ఏ పార్టీ ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్న ఆయన 2019లో ఓటమి కారణం చేసిన అభివృద్ధిని ప్రజల ముందు చెప్పకపోవడమే. వైసీపీ చేసే అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టకపోవడమే ప్రధాన కారణం అన్నారు. ఇప్పటికీ జగన్, అతని సోషల్ మీడియా బృందం అదే అసత్యాలు ప్రచారం చేస్తూనే ఉన్నారని వాటిని ఎక్కడికక్కడ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య యుతంగా పాలించే కూటమి పాలనకు ప్రజలందరీ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య జగన వైకాపా కుంపటి పెట్టాలని చూస్తున్నారని, రేపో మాపో ఆయన జైలుకు పోతే వీళ్లందరూ రోడ్లెక్కి పెట్రోల్ పోయించుకున్నట్లు నటించాలని, వారే అగ్గిపుల్ల గీస్తారని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నామని, పెట్రోల్ మీరు పోసుకుంటే అగ్గిపుల్ల జగన్‌రెడ్డి గీయిస్తాడని, మీ కుటుంబాల కోసం అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.. కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ మెగా కిసాన్ మేళాలో రైతులఆదాయం పెంపు, ఏ పంటలు సాగుచేస్తే మేలు, ఎలాంటి ఎరువులు, పురుగుమందులు, ఎంత మోతాదులో వాడాలనే దానిపై అవగాహన కల్పించేదానికి వ్యవసాయ, ఉద్యానశాఖలు సంయుక్తంగా ఈ స్టాళ్లను ఏర్పాటు చేశారన్నారు. ఎరువులకు ఎక్కడా కొరత లేదని, రైతులెవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. యూరియా, డీఏపీ సహా అన్నీ రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, కాసరగడ్డ గోవిందరాజులు, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ట్రాక్టర్ల ప్రదర్శన**

మెగా కిసాన్ మేళా సందర్భంగా నియోజకవర్గంలోని రైతులు, కార్యకర్తలు, కూటమి నాయకులు కలిసి 350 ట్రాక్టర్లతో నిర్వహించిన భారీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా ట్రాక్టర్ నడపగా, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ,మక్కెన మల్లికార్జునరావు,కాసరగడ్డ గోవిందరాజు లు పక్కన కూర్చుని రైతులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.

# నూతన బార్ అండ్ రెస్టారెంట్‌లకు నోటిఫికేషన్




**మాచర్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాల కాల పరిమితికి బార్ అండ్ రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్సు దారులకు ఆహ్వానిస్తూ నూతన పాలసీ ప్రకటించినది. ఇందులో భాగంగా మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 4 బార్ అండ్ రెస్టారెంట్ లకు నరసరావు పేట జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి K. మణికంఠ గెజిట్ ప్రకటన చేశారు. 2025 సెప్టెంబర్ 1వ తారీకు నుంచి 2028 ఆగస్టు 31 వరకు అనగా 3 సంవత్సరాల కాలపరిమితికి బార్ అండ్ రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్సు దారులకు దరఖాస్తులు కోరడమైనది అని,ఒక్కో దరఖాస్తు రూ 5,00,000 చెల్లించి ఆన్లైన్ ఆఫ్లైన్ హైబ్రిడ్ విధానములో దరఖాస్తు చేసుకోవచ్చు. మాచర్ల మున్సిపాలిటీ బార్ అండ్ రెస్టారెంట్ కు మొదటి సంవత్సరం లైసెన్స్ ఫీజు రూ 55,00,000 అలాగే తదుపరి 2026–27 సం న కు రూ. 60,50,000 లైసెన్సు ఫీజు 2027–28 సం.నకు 66,55,000 లైసెన్సు ఫీజు చెల్లించుకోవచ్చని నరసరావు పేట జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి K. మణికంఠ గేజిట్ ప్రకటన చేశారు. బార్ అండ్ రెస్టారెంట్ కొరకు దరఖాస్తు సమర్పించే ఔత్సాహికులు ఈ నెల 26 తారీకు సాయంత్రం 05:00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించవచ్చు. పలనాడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నరసరావు పేట వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తు సమర్పించవచ్చు. దరఖాస్తులు సమర్పించడంలో ఏదైనా సందేహాలు ఉన్న కౌంటర్లలో ఉన్న అధికారులను సంప్రదించి సందేశాలు నివృతి చేసుకోవచ్చు అని ఒక ప్రకటనలో నరసరావు పేట జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి K. మణికంఠ తెలియజేశారు. బార్ అండ్ రెస్టారెంట్ కు వచ్చిన దరఖాస్తుల నుంచి ఈ నెల 28వ తారీకు నరసరావు పేట జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన దరఖాస్తులు ఎంపిక చేయడం జరుగునని మాచర్ల ఎక్సైజ్ సీఐ న. వెంకటరమణ మీడియాకు తెలిపారు.


# కళ్లు చూడలేనిది కెమెరా కళ్ళతో ఫోటోగ్రాఫర్ చూపుతాడు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మనిషి మూడో కన్ను కెమెరా.. రెండు కళ్ళు చూడలేని ప్రకృతి అందాలు, సామాన్యులు, అణగారిన వర్గాల పోరాటాలు భిన్నమైన సాంస్కృతిక అంశాలను కెమెరా కళ్ళ ద్వారా ఫోటోగ్రాఫర్ చూపిస్తాడని అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నగడ్డ విజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో జరిగిన పలువురు ఫోటోగ్రాఫర్ల సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికత లో భాగంగా ఏఐ టెక్నాలజీ అరచేతిలో ఇమిడిపోయే ఫోన్ వచ్చినప్పటికీ ఫోటోగ్రఫీకి ఆదరణ ఎక్కడా తగ్గలేదని చెప్పారు. కెమెరాకి ముసుగు వేసి తీసిన బ్లాక్ అండ్ వైట్ ఫోటోల నుంచి డిజిటల్ ఫోటోలు వరకు ఇదే రంగంలో కొనసాగించడమే ఇందుకు ఉదాహరణ పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా ఈ రంగం పై ప్రోత్సాహమందిస్తూ ఫోటోగ్రాఫర్లు ఉన్నతికి దోహదపడాలని ఆయన సూచించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణలులి కూడా ఫోటోగ్రాఫర్ల ఉన్నతకి తమ వంతు అండగా ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లు బిట్రా వేదాద్రి, గ్రంధి కోటేశ్వరరావు, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతక్రింది సాంబశివరావులను సత్కరించారు. కార్యక్రమంలో మహంకాళి వెంకట్రావ్, మారెళ్ళ చిరంజీవి, బిట్ర నారాయణ, చింతగింజల శ్రీనివాసరావు, షేక్ సుభాని, శ్రీనివాసరావు, మణికంఠ, రాయల్ స్టూడియో సాగర్, కొరవండి రాబర్ట్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మేమున్నామని.. మీకేంకాదని..

**– ముగ్గురికి రూ. 9 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పేదల గుండెకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోంది. చిన్న కష్టమొచ్చినా తానున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తోంది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తోంది. ఎమ్మెల్యే నసీర్ సోమవారం స్వయంగా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల గృహాలకు వెళ్లి రూ. 9 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. పాత గుంటూరుకు చెందిన పుప్పుల సంజన, బాలాజీ నగర్ పదో లైనుకు చెందిన మల్లాది కాంతారావు, గౌడాస్ కాలనీకి చెందిన షేక్ మాబు చాన్ అనారోగ్యానికి గురి కావడంతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకున్నారు. వీరికి వైద్యానికి లక్షల రూపాయలు ఖర్చు కావడంతో అప్పులు చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆయా కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వీరికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే నసీర్ స్వయంగా లబ్ధిదారుల స్వగృహాలకు వెళ్లారు. పప్పుల సంజనకు రూ. 5 లక్షలు, మల్లాది కాంతారావుకు రూ. 2 లక్షలు, షేక్ మాబు చాన్ కు రూ. 2 లక్షలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అపర సంజీవని అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు కూడా కొర్రీలు పెట్టేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైద్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. ఎవరికి ఆపద వచ్చినా తాము అండగా నిలుస్తామని, అనారోగ్యంతో ఏ ఒక్కరూ బాధ పడకూడదని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ప్రగతి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలను దేవుడిలా ఆదుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పఠాన్ జమీర్, డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, రియాజ్, EX డిప్యూటీ మేయర్ గౌస్, మజారుద్దీన్, రియాసిత్, మల్లికా, తుళ్లూరీ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ అద్భుతమైన కళ - తహశీల్దార్ కె వి గోపాల కృష్ణ




**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి వీడియో గ్రాఫర్స్ అండ్ ఫోటోగ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గాందినగర్ లోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి తాహశీల్దార్ కె. వి. గోపాల కృష్ణ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఫోటోగ్రఫీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం నింపుతున్నారన్నారు. అసోసియేషన్ సభ్యులకు ఐ. డి. కార్డులను అందజేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొటిలను అందజేశారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు శుద్ధపల్లి సాంబశివరావు కార్యదర్శి వి. సాయిమణికాంత్ (బాబి) అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కూరపాటి రవికుమార్, ధరణికోట శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమంచి సునీల్ సందీప్, సిద్దుల సాయినాథ్ కుర్ర అంకమ హేష్ చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ గుంటూరు

- నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణంలో రాజీ లేదు
- 8 నెలల్లో పూర్తి చేసేందుకు తీవ్రంగా కసరత్తు
- వర్షాకాలమైనా పనులు వేగవంతం
- బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరాన్ని అభివృద్ధికి కేరాఫ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు శరవేగంగా పరుగులు పెడుతున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. పాత గుంటూరులోని నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఇప్పటి వరకు పనులు ఎంత వరకు పూర్తయ్యాయి ? ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారు ? వర్షాకాలంలో పనులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి ? వంటి అంశాలను కాంట్రాక్టర్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టామని తెలిపారు. ఎనిమిది నెలల కాలంలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పట్టుదలగా ఉన్నామని వెల్లడించారు. బ్రిడ్జి క్వాలిటీ విషయంలో కొంచెం కూడా రాజీ లేదని స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణ సందర్భంగా వాహనదారులు ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. అధికారులు బ్రిడ్జికి ఇరువైపులా రోడ్లు నిర్మించారని, దీంతో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, దీంతో ప్రజలు అవస్థలు పడ్డారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.

# గాంధీ నడయాడిన పాఠశాలలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**– రెంటచింతల వైఆర్ఎస్ ఉన్నత పాఠశాల సందర్శన**



**నరసరావు పేట మేజర్ న్యూస్:** స్వయానా మహాత్మా గాంధీ శంఖు స్థాపన చేసిన రెంటచింతల వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలను సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సందర్శించారు. పాఠశాలలోని మహాత్ముడి విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో గంట సేపు ముచ్చటించారు. ప్రతీ విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగారు. గణితం, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులలో విద్యార్థులను మరింత మెరుగు పరచాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. హాస్టల్ వార్డెన్లు విద్యార్థుల హెూం వర్కులు తప్పని సరిగా చేసేలా చూడాలన్నారు. ఘన చరిత్ర ఉన్న వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలను మరోసారి తప్పకుండా సందర్శించి విద్యార్థుల అభ్యాస స్థాయిలను పరీక్షిస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీ కృష్ణ, ఎంఈవో, పాఠశాల హెడ్ మాస్టర్ కె. చంద్ర శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు. 1929, ఏప్రిల్ 21న లాలా లజపతి రాయ్ పేరు మీదుగా రెంటచింతల ప్రాథమిక పాఠశాలకు మహాత్మాగాంధీ శంఖు స్థాపన చేశారు. అనంతరం 1960 ల్లో ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయిన సమయంలో, పాఠశాల నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన రంగనాయకులు శ్రేష్టి పేరు మీదుగా వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలగా రూపాంతరం చెందారన్నారు కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు మంత్రి నారా లోకేష్ మరోసారి ఆర్థిక సాయం

**– కోస్టారీకాలోని వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనేందుకు ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ. 2.50 లక్షల అందజేత**

**– మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారిణి సాదియా కుటుంబ సభ్యులు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ. 2.50 లక్షలు అందజేశారు. నార్త్ అమెరికాలోని కోస్తారియాలో ఈ నెల 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం నుంచి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా అల్మాస్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి ఆర్థిక సాయం చేయాలని మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని, ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని ఆమెకు భరోసా ఇచ్చారు. మంగళవారం ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ. 2.50 లక్షలను స్థానిక నాయకుల ద్వారా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు అందజేయించారు. అడిగిన వెంటనే రూ. 2.50 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్‌కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాదియా అల్మాస్ మాట్లాడుతూ నన్ను ఎంతో ప్రోత్సహిస్తున్న మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. మంత్రి నారా లోకేష్ గతంలో కూడా రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించినట్లు తెలిపారు. టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ సాదియా చదువుతూనే పవర్ లిఫ్టింగ్‌లో ప్రపంచ స్థాయిలో రాణించడం గొప్ప విషయమన్నారు. కోస్తారియాలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో పోటీల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి, మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ రకాల టోర్నమెంట్స్ నిర్వహించడంతో పాటు కిట్స్ పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తోట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, పరిశుభ్రత పై అవగాహన



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ ఆక్టివిటీస్ (సి. ఈ. ఏ) వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత పై అవగాహన పై మంగళవారం చిర్రావూరు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగపు అధికారి డాక్టర్ కె. ఆర్. ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ... మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని, వర్షాకాలంలో పరిశుభ్రత పాటించకపోతే అనేక వ్యాధులు ప్రాబల్యం చెందుతాయని తెలిపారు. పరిశుభ్రత పాటించడం వల్ల జలుబు, ఫ్లూ ఇతర ఇన్ఫెక్షన్ నుండి రక్షణ పొందవచ్చు అని, పరిసర ప్రాంతాలలో మురుగు నీరు, చెత్తా, చెదారం లాంటివి నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో చెక్కపొట్టు మరియు వరి పొట్టుల్లో కిరోసిన్ లాంటివి కలిపి ఉండలు చేసి మురుగు అధికంగా ఉండే ప్రదేశంలో వేసినచో దోమల ప్రాపల్యం తగ్గుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అని సీ. ఈ. ఏ. విద్యార్థినీ విద్యార్థులు చిలువూరులోని ఇంటింటికి తిరిగి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాల్లో విద్యార్థిని, విద్యార్థులు డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. ఈ యొక్కకార్యక్రమాలు నిర్వహించినందుకు గాను వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ కె. రాజశేఖర రావు, రిజిస్ట్రార్ కె. సుబ్బారావు, విద్యార్థుల విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కే. ఆర్. ఎస్. ప్రసాద్, , విద్యార్థుల విభాగం అడ్వైజర్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

# అమరావతి రాజధానిపై వైసీపీ దుష్ప్రచారం

**– కందుల వేణు వర్ధన్ విమర్శ**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి రాజధాని పై వైసీపీ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, కందుల వేణువర్ధన్ అన్నారు. మంగళవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ 52 వేల కోట్లతో జరుగుతున్న నిర్మాణాలను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు బ్లూ మీడియా సహకారంతో విషప్రచారం చేస్తున్నారు ఎక్కడో వాగులు పొంగిన దృశ్యాలను తీసుకువచ్చి అమరావతి మునిగిపోయిందంటూ ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు అని కందుల మండిపడ్డారు ప్రకాశం బ్యారేజ్ గేట్లు పనిచేయడం లేదని కొండవీటి వాగు నీటిలో పంటలు మునిగిపోయాయని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేశారు ఇరిగేషన్ శాఖ అధికారులు వాటిని ఖండిస్తూ ఫిర్యాదులు కూడా నమోదు చేసిన విషయాన్ని కందుల గుర్తు చేశారు అమరావతి రాజధాని నిర్మాణాన్ని వదిలేసిన వైయస్ జగన్ అన్ని ఎదురు దెబ్బలు తగిలాయని కందుల గుర్తు చేశారు కేంద్రంతో సంప్రదించకుండా మూడు రాజధానుల బిల్లులు అసెంబ్లీ పెట్టిన వైయస్ జగన్ ఆ బిల్లులను ఉపసంహరించుకోవలసి వచ్చిందని అన్నారు అదే కారణంగా ప్రజలు వైసీపీ 11 సీట్లకే పరిమితం చేశారు తాజాగా పులివెందుల ఒంటిమిట్టలో కూడా వైసీపీ ఓటమిపాలైంది డిపాజిట్లు కోల్పోయే స్థితికి పడిపోయింది ఇంత పరాభవం ఎదురైనా వైయస్ జగన్ అసలు సత్యాన్ని అంగీకరించకుండా దుష్ప్రచారం చేస్తున్నారని కందుల వేణు వర్ధన్ మండిపడ్డారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో జిరాక్స్ మిషన్ అందజేత

**వినుకొండ మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీలో గల జడ్పీ హెచ్ స్కూల్ నందు రోటరీ సభ్యులు గాండ్ల నాగేంద్రుడి సహకారంతో జిరాక్స్ మిషన్ ను ప్రింటర్ సౌకర్యార్థం ఈరోజు అందజేశారు ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సి హెచ్ వీరప్పయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది రోటరీ క్లబ్ అధ్యక్షులు వైవి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలకు మా రోటరీ క్లబ్ ద్వారా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ పి స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు మంచినీటి కొరత ఉన్నందున మా రోటరీ క్లబ్ ద్వారా త్వరలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు ఈ సందర్భంగా స్కూల్ కి జిరాక్స్ ప్రింట్ అందజేసిన రిటైర్డ్ మాస్టర్ ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వైవి నారాయణ సెక్రెటరీ ఎస్. కె బాజీ మాజీ అధ్యక్షులు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి జిల్లా క్యాబినెట్ సభ్యులు చిరుమామిళ్ల కోటేశ్వరరావు ఆలా శ్రీనివాసరావు మాజీ సెక్రెటరీ గుత్తా గురునాథం క్లబ్ డైరెక్టర్ కూచి రామాంజనేయులు ఎన్ పద్మజ పి ఈ టి రాధాకృష్ణ మూర్తి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# లక్కరాజుగార్లపాడులో పిలుస్తోంది కార్యక్రమం





**సత్తెనపల్లి :** సత్తెనపల్లి మండలంలోని లక్కరాజు గార్లపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ బరువు నేలల్లో విత్తిన ప్రత్తి అధిక వర్షాలకు లోనైతే వెంటనే నీటిని కాలువల ద్వారా బయటకు తీసి వీలైనంత త్వరగా ఎడ సేద్యం చేసి భూమి ఆరేటట్లు చేసుకోవాలి. ఎకరానికి 30 కిలోల యూరియా ం 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను అదనంగా వాడుకోవాలి. ప్రస్తుతం ప్రత్తి పైరులో తామర పురుగు గమనించటం జరిగినది అని నివారణకు ఎసిఫేట్ 350 గ్రాములు లేదా ఏసిటామిప్రిడ్ లేదా థైయోమిథాక్సమ్ 40 గ్రా. లేదా పిప్రోనిల్ 400 మీ లీ 200 లీటర్లు నీటిలో కలిపి పది రోజులకు మందులను మార్చుతూ పిచికారీ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి గ్రామ నాయకులు పుట్టి హనుమంతరావు, కొండలు రైతులు పాల్గొన్నారు.

# పీ-4తో పేదరికంపై విజయం

**– మంగళగిరిలో పీ-4 ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పీ-4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని జయిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళగిరిలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ-4 కార్యక్రమా నికి ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బంగారు కుటుంబాల ఆర్థిక ప్రగతికి మార్గదర్శకులు చేయూత అందిం చాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలోనే పీ-4 ఒక మైలురాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం దేశంలో ఇప్పటివరకు చేపట్టలేదని, అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు.

# దోమల నివారణ ర్యాలీ జయప్రదం చేయండి





**తెనాలి, మేజర్ న్యూస్ :**

ప్రపంచ దోమల దినోత్సవానికి పురస్కరించుకొని బుధవారం జరుగనున్న దోమల నివారణ అవగాహన ర్యాలీ జయప్రదం చేయాలని మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ లక్ష్మీపతిరావు కోరారు. ఈ మేరకు మంగళవారం తన ఛాంబర్ లో బ్యానర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణ పై నిర్వహిస్తున్న ర్యాలీలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు/ కార్యక్రమంలో తెనాలి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్ర మౌళి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పరిహారం అందించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పరిహారం ఇప్పించాలని కోరుతూ మంగళవారం తెనాలి రూరల్ గ్రామం నందివెలుగు పంచాయితీ కార్యదర్శి బి. హేమ కుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి, కూచిపూడి వెంకయ్య, షేక్ షబ్బీర్, ఆకుమా నాగేశ్వరరావు, గవిని అంకమ్మరావు, మురికిపూడి మోహన్ రావు, మురికిపూడి విశ్వనాథ్ శర్మ, సతీష్ తదితరులు పాల్గొన్నారు. పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులు ఎకరమునకు రూ. 10 వేలు పరిహారం, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు వినతిపత్రం సచివాలయం ద్వారా అందజేసినట్లు తెలిపారు.



# రైతు ద్రోహి జగన్ రెడ్డి

**– ఎమ్మెల్యే జూలకంటి ఫైర్**



**మాచర్ల మేజర్ న్యూస్ :** రైతు ద్రోహి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వినుకొండ వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు సభలో వైసీపీ పాలనలో రైతులు పడిన కష్టాల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆర్థిక ఉన్నతి కోసం ఆనాడు టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమం పథకాలకు శ్రీకారం చుడితే వాటిని వైసీపీ పాలనలో సైకో జగన్ రెడ్డి రద్దు చేశారని తూర్పార పట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రైతుల ఉన్నతి కోసం గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాలన్నింటిని పునరుద్ధరించడమే కాకుండా అంతకు మించిన సంక్షేమాన్ని అమలు చేస్తుందని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయానికి వేల కోట్లు రూపాయలను కేటాయించి, నిధులను ఖర్చు చేస్తోందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర రైతాంగానికి ఖరీఫ్‌లో పెట్టుబడి సాయం అందించి, కూటమి ప్రభుత్వం ఆదుకుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రానున్న రోజుల్లో రైతులను లక్షాదికారులుగా మార్చేలా అనేక పథకాలు కార్యరూపం దాల్చుతాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పలువురు ఎమ్మెల్యే, అధికారులు పాల్గొన్నారు.

# తమ్మవరంలో ఉచిత వైద్య శిబిరం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని తమ్మవరం గ్రామంలో మంగళవారం కాటూరి మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బాజీ సలాం,మండల పార్టీ అధ్యక్షులు ఎటుకూరి బ్రహ్మయ్య,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, క్రోసూరు మాజీ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు, జిల్లా రైతు కార్యదర్శి బాష్యం ఆంజనేయులు,మాజీ ఏంపిపి గళ్ళా బాబు, క్లస్టర్ 7 షేక్ అజిముల్ల, తమ్మవరం నాయకులు కెలం నాగేశ్వరరావు,ఎంపీటీసీ సాంబశివరావు, గంటా రాంబాబు, పసుపులేటి మల్లేశ్వరరావు,కెలం గోపాలరావు, షేక్ నన్నే, గూగుల్ పార్టీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**తెనాలి, మేజర్ న్యూస్ :**

వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం వారి ఆధ్వర్యంలో రోటరీ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తెనాలిలోని ప్రసిద్ధ ఫోటోగ్రాఫర్ల కోకటి నాగేశ్వరరావు, బిరుదు రాజు విజయరాజు, కన్నిగంటి మధు, తుళ్ళిమిల్లి చంటిలను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ పాల్గొని ఫోటోగ్రఫీ ప్రాముఖ్యత, ఫోటోగ్రఫీ వల్ల లాభాలు వివరించారు. కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, క్లబ్ సభ్యులు, మరియు సన్మాన గ్రహితుల అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# రైతుకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం మాది : వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు





**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**

రైతులకు ఏ ఇబ్బంది కలిగినా వెంటనే అండగా నిలుస్తున్న ప్రభుత్వం, కూటమి ప్రభుత్వమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వినుకొండ, ఈపూరు మండలాల మార్కెట్ యార్డ్ కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకోసం ఏర్పాటు చేసిన మెగా కిసాన్ మేళాను ప్రారంభించారు. పల్నాడు జిల్లాలో వరికి బదులుగా ఆక్వా , పామాయిల్, బత్తాయి వంటి ఇతర పంటలను రైతులు సాగు చేసే రైతులకు ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్స్ ను 90% సబ్సిడీతో రైతులకు అందచేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 90% నెరవేర్చిందన్నారు. ఫించన్ పెంపు, తల్లికి వందనం, దీపం 2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకం, అన్నదాత సుఖీ భవ వంటి పథకాలు అమ లు చేసి చూపిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పండ్ల తోటలు, పామాయిల్ తోటలను ఎక్కువగా పెంచి ముఖ్యమంత్రి గారి ఆలోచనకు అనుగుణంగా ముందుకు నడుద్దామని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు ఉపయోగించుకుని రైతులు రెట్టింపు ఆదాయం పొందాలన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ వినుకొండ మార్కెట్ యార్డులో 100కు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులందరూ వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను చూడాలని, ఇందులో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖకు చెందిన పరిశోధకులు విచ్చేసారని, వారి ద్వారా ఏ పంటలు వేయవచ్చు, ఎటువంటి పంటలు వేస్తే లాభం వస్తుందో తెలుసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం ప్రకృతి కరుణించి వానలు బాగా కురియడంతో నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టు,కృష్ణానదిలో నీరు నిండుగా చేరిందన్నారు. రైతులకు పంటలు వేసుకునే సమయానికి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయం,వ్యవసాయ మార్కెటింగ్ శాఖ,ఉద్యాన శాఖ,సూక్ష్మ నీటి సాగు పథకం శాఖలు రైతులకు మంచి ప్రోత్సాహం అందిస్తున్నాయని, వాటిని వినియోగించుకొని రైతులు ఎంతో లాభాన్ని పొందాలని కోరుకుంటున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల కోసం మూడు రోజుల పాటూ స్టాళ్లను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, జీడీసీసీ బ్యాంకు చైర్ పర్సన్ మక్కెన మల్లికార్జున రావు, కాకర గడ్డ గోవిందరాజులు, నాయకులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వినుకొండలో కిసాన్ మేళా
# ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు, చీఫ్ విప్ జీవీ

**మేజర్ న్యూస్ వినుకొండ :** కిసాన్ మేళా సందర్భంగా ట్రాక్టర్లతో రైతులు, కూటమి నాయకుల భారీ ప్రదర్శన అంతులేని అబద్ధాలతో రాష్ట్రంలో అసత్యప్రచారాలకు కేరాఫ్‌గా జగన్, వైకాపా: మంత్రి అచ్చెన్నాయుడు అబద్ధాల మీద పుట్టిన పార్టీ వైకాపా, అబద్ధాల నాయకుడు జగన్ ఇప్పటికీ అదే చేస్తున్నారు: అచ్చెన్న ప్రజలు వైకాపాను 151 నుంచి 11 స్థానాలకు పడేసినా జగన్ బుద్ధి మారడం లేదు: అచ్చెన్న అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుదేశం ప్రజల కోసం పని చేసింది: అచ్చెన్న 2019లో తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ దుర్మార్గపు పాలన చేశాడు: అచ్చెన్న జగన్ ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే త్వరలో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారు: అచ్చెన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రైతులు ఆర్థిక ప్రగతిలో నెంబర్‌వన్‌గా ముందుకు వెళ్లాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయం: జీవీ మొసలి కన్నీళ్లు కార్చుతున్న జగన్‌రెడ్డి నిజానికి రాష్ట్ర రైతుల పాలిట ద్రోహి, శత్రువు: జీవీ జగన్ దుర్మార్గపు పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో నిలిచింది: జీవీ సొంత పత్రిక, ఛానెల్‌తో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే జగన్‌కి పరిపాటిగా మారింది: జీవీ ప్రకాశం బ్యారేజీ వద్ద ఒక్కగేటు మొరాయిస్తే బ్యారేజీ కొట్టుకు పోతుందని దుష్ప్రచారం: జీవీ అమరావతి మునిగి పోయిందంటూ ఫేక్ వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు: జీవీ దుష్ప్రచారాలు ఆపకపోతే ప్రజలు వైసీపీ నాయకుల వీపులు విమానం మోత మోగిస్తారు: జీవీ



# నేడు రతన్ టాటా ఇన్నోవేషన్‌ను ప్రారంభించనున్న సీఎం

**– మంగళగిరిలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈ నెల 20 వ తేది మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ నందు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ( ఆర్ టీ ఐ ఎచ్ ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్, శాసన మండలి సభ్యులు పెందుర్తి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ప్లానింగ్ శాఖ అనంత శంకర రావు, ఎండి , ఇన్నోవేషన్ సొసైటి సీఈఓ ఏ. సూర్య తేజ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, సిఎంఓ కార్యాలయ అధికారి ఇక్బాల్ సాహెబ్‌తో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి సీటింగ్ , సభా స్థలి , పీఏ సిస్టమ్ ఏర్పాట్లు , మీడియా గ్యాలరీ , వాహనాల పార్కింగ్ , స్టాల్స్ ఏర్పాట్లు , పీఏ సిస్టమ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించేలా చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే కంపెనీలు రూపొందించిన రోబో ను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో యంటీయంసీ కమిషనర్ అలీం బాషా, మంగళగిరి , కాకుమాను , పొన్నూరు తహసిల్దార్లు కే. దినేష్‌రాఘవ, వెంకటస్వామి , జియా ఉల్ హక్ తదితరులు పాల్గొన్నారు.






# భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు

భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు :


**1. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం :**
రాజ్యాంగాలను లిఖితమైన (ఉదా-అమెరికా రాజ్యాంగం) మరియు అలిఖితమైన (ఉదా-బ్రిటిష్ రాజ్యాంగం) అని విభజిస్తారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ప్రారంభంలో భారత రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్, 22 భాగాలు,8 షెడ్యూల్లు ఉన్నాయి. ప్రస్తుతం రాజ్యంగాములో 470 ఆర్టికల్స్, 12షెడ్యుల్, 25భాగాలు ఉన్నాయి .

**2. దృఢ,అదృఢ లక్షణాలు :**
రాజ్యంగాలను దృఢ (rigid) అదృఢ (flexible) రాజ్యంగాలుగా విభజిస్తారు. దృఢ రాజ్యాంగం అంటే దాన్ని సవరించేందుకు ప్రత్యేక విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. ఉదా: అమెరికా రాజ్యాంగం. అదృఢ రాజ్యాంగాన్ని సులువుగా సవరించవచ్చు, ఉదా: బ్రిటన్.
భారత రాజ్యాంగం ఈరెండు లక్షణాలను కలిగి ఉంది. ఆర్టికల్ 368 ప్రకారం భారత రాజ్యాంగ సవరణలకు రెండు రకాలు ఉన్నాయి, కొన్ని నిబంధనలను పార్లమెంటు ప్రత్యేక మెజారిటీతో 2/3 ద్వారా మాత్రమే సవరించవచ్చు, కొన్ని కనీసం రాష్ట్రాల సగం ఆమోదంతో మాత్రమే సవరించగలరు. కొన్ని నిబంధనలను పార్లమెంటు సాధారణ మెజారిటీతో కూడా సవరించవచ్చు.

**3. పార్లమెంటరీ ప్రభుత్వం :**
భారత రాజ్యాంగం 'వెస్ట్ మినిస్టర్' తరహా పార్లమెంట్ ప్రభుత్వాలను కలిగి ఉంది.
పార్లమెంటరీ వ్యవస్థ - శాసన వ్యవస్థ (Legislature) మరియు కార్యనిర్వాహక వ్యవస్థ (Executive) మధ్య సహకారం మరియు సమన్వయం పై ఆధారపడి ఉంటుంది. దీనినే బాధ్యతాయుత ప్రభుత్వ పద్ధతి, కేబినెట్ ప్రభుత్వం, అని కూడా పిలుస్తారు.ఈ విధానంలో కేంద్రంలో రాష్ట్రపతి ,రాష్ట్రంలోగవర్నర్ నామమాత్ర కార్య నిర్వహణాధికారులుగా, కేంద్రం లో ప్రధానమంత్రి ,రాష్ట్రములో ముఖ్యమంత్రి వాస్తవ కార్య నిర్వహణాధికారులుగా ఉన్నారు .

**4. సమాఖ్య ,ఏక కేంద్ర లక్షణాలు :**
భారత రాజ్యాంగంలో 'ఫెడరేషన్' అనే పదం ఎక్కడా లేదు బదులుగా, ఆర్టికల్ 1 ప్రకారం భారతదేశాన్ని రాష్ట్రాల యునియన్ (Union of States)గా పేర్కొన్నారు, భారత రాజ్యాంగం సమాఖ్య మరియు ఏక కేంద్ర లక్షణాల సమ్మిళితం. రెండు స్థాయిల ప్రభుత్వాలు (కేంద్రం,రాష్ట్రాలు), అధికారాల విభజన, లిఖిత రాజ్యాంగం ,స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ద్విసభా విధానం వంటి సమాఖ్య లక్షణాలను, బలమైన కేంద్రం, ఒకే రాజ్యాంగం, ఒకే పౌరసత్వం, ఏకీకృత న్యాయవ్యవస్థ,రాష్ట్రానికి గవర్నర్‌లను నియమించడం వంటి ఏక కేంద్ర లక్షణాలను కలిగి ఉంది. డా. B.R.అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని అత్యంత కేంద్రీకృత సమాఖ్య రాజ్యమని ఒప్పుకున్నారు. K.C వేర్ అర్ధ సమాఖ్య గా పేర్కొన్నారు.

**5. ఏక పౌరసత్వం :**
భారత రాజ్యాంగం సమాఖ్య విధానాన్ని అనుసరించినప్పటికీ, ఏక పౌరసత్వం కలిగి ఉంది, కాని అమెరికా వంటి దేశాలలో దేశానికే కాకా ,తాను నివసించే రాష్ట్ర పౌరుడిగా కూడా పరిగణించ బడతాడు. ఏక పౌరసత్వ విధానం ను మనం బ్రిటన్ దేశం నుండి గ్రహించం.




**6. ప్రాథమిక హక్కులు :**
భారత రాజ్యాంగం భాగం - III వ భాగం లో 12 - 35 వరకు గల నిభందనల ప్రకారం పౌరులకు ఆరు రకాల మౌలిక హక్కులు కల్పించబడినవి. వ్యక్తీ ,వికాసానికి ఇవి దోహదపడతాయి .

a) సమానత్వ హక్కు (ఆర్టికల్స్ 14-18)
(b) స్వేచ్ఛ హక్కు (ఆర్టికల్స్ 19-22)
(c) దోపిడీ నుండి రక్షణ హక్కు (ఆర్టికల్స్ 23-24)
(d) మత స్వేచ్ఛ హక్కు (ఆర్టికల్స్ 25-28)
(e) సాంస్కృతిక, విద్యా హక్కు (ఆర్టికల్స్ 29-30)
(f) రాజ్యాంగ పరిరక్షణ హక్కు (ఆర్టికల్ 32)

ప్రారంభంలో 7 హక్కులు ఉండేవి 1978 లో 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్థి హక్కును (300 (ఎ )వీటి నుండి తొలగించి చట్టబద్ధమైన హక్కుగా మార్చారు . వీటికి న్యాయస్థానాల రక్షణ ఉంది .

**7. ప్రాథమిక విధులు :**
1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా, స్వరణ్ సింగ్ కమిటీ సిఫార్సులపై 10 ప్రాథమిక విధులను రాజ్యంగాములోని 4A భాగంలో 51(A)అనే నిభందన లోపొందుపరిచారు.ప్రాథమిక విధులకు న్యాయ సంరక్షణ లేదు.ఈవిధులు దేశం పట్ల పౌరుల బాద్యతలనుతెలియజేస్తాయి.2002లో చేసిన 86 వ రాజ్యాంగ సవరణద్వారా 11వ ప్రాథమిక విధిని చేర్చారు.

**8. ఆదేశిక సూత్రాలు :**
వీటిని గురించి రాజ్యంగాములోని IV భాగంలో 36 నుండి 51 వరకు గల నిభందనలు వివరిస్తాయి. వీటిని శ్రేయో రాజ్య స్థాపన కోసం ,సమసమాజ స్థాపన కోసం రాజ్యంగాములో పొందుపరిచారు . వీటికి న్యాయ స్థానం రక్షణ లేదు. వీటిని 3 రకాలుగా విభజించారు అవి

1) సామ్యవాద సూత్రాలు
2)గాంధేయ వాద సూత్రాలు
3)ఉదారవాద సూత్రాలు ఇవే కాకుండా అదనపు సూత్రాలు అని కూడా వీటిలో ఉన్నాయి .

**9. సార్వజనీన వయోజన ఓటు హక్కు :**
రాజ్యాంగం ప్రకారం, 18 సంవత్సరాల పైబడిన ప్రతి పౌరుడు ఓటు వేసే హక్కు కలిగి ఉంటాడు. జాతి, మతం, లింగం, సంపద, విద్యా పరంగా ఏ వివక్ష లేకుండా అందరికీ (18 సంవత్సరాల) ఓటు హక్కు 326 నిభందన ప్రకారం కల్పించబడింది. ప్రారంభంలో 21 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు ఉండేది. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా (1988-89)లో ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18సంవత్సరాలకు తగ్గించారు.ప్రజాస్వామ్య దేశాలలో ఓటు హక్కు ప్రజల చేతుల్లో ఆయుధం వంటిది .ప్రభుత్వాన్ని ఎన్నుకోగలరు మార్చగలరు.

**10. ఏకీకృత - స్వతంత్ర న్యాయవ్యవస్థ :**
స్వతంత్ర న్యాయ వ్యవస్థను భారత రాజ్యంగం ఏర్పాటు చేసింది,పౌరుల హక్కులను, రాజ్యంగాన్ని ఇది పరిరక్షిస్తుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా నియంత్రణ చేసి, కేంద్ర రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తితే సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది.

**11. లౌకిక రాజ్యం :**
లౌకిక అనే పదం 42వ సవరణ ద్వారా (1976లో) భారత రాజ్యాంగ ప్రవేశికలో చేర్చబడింది. లౌకిక రాజ్యం అనగా ''మతప్రమేయం లేని రాజ్యం. .మతవిషయంలో పౌరులకు స్వేచ్ఛ ఉంటుంది .మన రాజ్యానికి అధికారిక మతం అంటు ఉండదు,అన్ని మతాలు సమానమే.

**12. అధికార విభజన :**
భారత రాజ్యాంగం దేశాన్ని రాష్ట్రాల యూనియన్ గా ప్రకటించబడినప్పటికీ కేంద్ర -రాష్ట్రాల మధ్య అధికార విభజన జరిగింది ఈ అధికారాలను మూడు జాబితాల కింద విభజించారు. 1. కేంద్ర జాబితా (99 అంశాలు)2.రాష్ట్రజాబితా (59 అంశాలు )3. ఉమ్మడి జాబితా (52 అంశాలు) లలో ప్రస్తుతం ఉన్నాయి . ఈవే కాకుండా అవశిష్ట అధికారాలు ఉన్నాయి .

**13. ద్వి సభా విధానం :**
రాజ్యాంగం ప్రకారం మన పార్లమెంట్ రెండు సభలు కలిగి ఉంది. 1. దిగువ సభ అయిన లోక్ సభ,2. ఎగువ సభ అయిన రాజ్య సభ.అదే విధంగా 6 రాష్ట్రాలు రెండు సభలను కలిగి ఉన్నాయి .

**14. అత్యవసర నిబంధనలు :**
భారత రాజ్యాంగం అత్యవసర పరిస్థితుల్లో దేశ భద్రత, సమగ్రతను కాపాడేందుకు మూడు రకాల అత్యవసరాలు అనుమతిస్తుంది. జాతీయ అత్యవసర స్థితి (National Emergency) - ఆర్టికల్ 352, రాష్ట్ర అత్యవసర స్థితి /రాష్ట్ర పతిపాలన (Presidents Rule)-ఆర్టికల్ 356,ఆర్థిక అత్యవసర స్థితి - ఆర్టికల్ 360, దేశఆర్థిక స్థిరత్వానికి ముప్పు ఉన్నపుడు విధించవచ్చు.

**15. స్వతంత్ర సంస్థలు** (Independent Bodies): ఎన్నికల సంఘం (Election Commission), కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG), యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC), స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్లు (SPSC),అటార్నీ జనరల్, అడ్వకేట్ జనరల్ వంటి వాటికి పరిపాలన మరియు ఇతరవిధుల నిర్వహణ కోసం కొన్ని సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు .



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్‌ఆర్బీ, ఎస్‌ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## ఏపీపీఎస్సీ నుంచి భారీగా జాబ్ నోటిఫికేషన్లు

ఆంధ్ర ప్రదేశ్‌లో నిరుద్యోగులకు శుభవార్త. త్వరలోనే ఏపీపీఎస్సీ నుంచి భారీగా జాబ్ నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ప్రస్తుతం అన్ని రకాల నోటిఫికేషన్లు కలిపి 18 వరకు జారీకి సిద్ధంగా ఉన్నాయి. ఇందులో 12నోటిఫికేషన్లు క్యారీ ఫార్వర్డ్ పోస్టులకు సంబంధించినవి. అయితే పోస్టుల సంఖ్య మాత్రం తక్కువగా ఉంది.

**నోటిఫికేషన్ల వివరాలు....**
జిల్లా సైనిక వెల్ఫేర్, వ్యవసాయ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (దేవాదాయశాఖ), టెక్నికల్ అసిస్టెంట్ (గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్), డ్రాఫ్ట్సమెన్- గ్రేడ్-2 (ఫారెస్టు), హార్టీకల్చర్ ఆఫీసర్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ (ఫిషరీస్), రాయల్టీ ఇన్‌స్పెక్టర్ (మైన్స్), అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హాస్పిటల్ వెల్ఫేర్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్-కం-టైపిస్టు పోస్టుల భర్తీకి సంబంధించి వరుస నోటిఫికేషన్లు వెలువడనున్నాయి.

**ఏపీ డీఎస్సీ ఫలితాలు...**
మెగా డీఎస్సీ-2025 పరీక్షల తుది మార్కులను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. డీఎస్సీ పరీక్ష నార్మలైజేషన్ మార్కులు, టెట్ వెయిటేజీ మార్కులు కలిపి ప్రకటించింది. అభ్యర్థులు ఏపీడీఎస్సీ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి మార్కులను చూసుకోవచ్చు. టెట్ మార్కులపై అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది మార్కులను విడుదల చేసి జిల్లాల వారీగా జాబితాలు ప్రకటిస్తారు. ఆయా జిల్లాల్లో పోస్టులు, రిజర్వేషన్ల ప్రకారం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను ప్రకటిస్తారు.

# కిసాన్ మేళాకు ట్రాక్టర్లతో భారీగా తరలివచ్చిన రైతులు



**మేజర్ న్యూస్ వినుకొండ :**

వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మెగా కిసాన్ మేళకు నియోజకవర్గంలోని గ్రామాల నుండి రైతులు ట్రాక్టర్లతో భారీగా తరలివచ్చారు. నరసరావుపేట రోడ్డు నుండి ట్రాక్టర్లు ర్యాలీగా మార్కెట్ యార్డ్ వద్దకు తరలి వెళ్లాయి. కిసాన్ మేళ కు వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. రైతు ట్రాక్టర్ల ప్రదర్శనతో వినుకొండలో పండుగ వాతావరణం నెలకొంది.

# వెనిగళ్ళ నాగేశ్వరమ్మ 94 మృతి పట్ల పలువురు నివాళులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంనకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ ఎంపీ వెనిగళ్ళ సత్యనారాయణ భార్య నాగేశ్వరమ్మ సోమవారం రాత్రి దుగ్గిరాలలోని ఆమె స్వగృహంలో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్ నాగేశ్వరమ్మ కుమారుడు కాగా ఆరుగురు కుమార్తెలు కలరు. దుగ్గిరాలలోని తన స్వగృహంలో నాగేశ్వరమ్మ మృతదేహాన్ని పలువురు ప్రజా ప్రతినిధులు ,నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రివర్యులు నన్నపనేని రాజకుమారి, సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ పిఎసిఎస్ అధ్యక్షులు పాటిబండ్ల హరిప్రసాద్, మాజీ సర్పంచ్. యేళ్ళ జయలక్ష్మి, జి. అనిల్ కుమార్, అంచే మారుతి వరప్రసాద్, ఉన్న ఝాన్సీ ,ఎంపీపీ షేక్ జబీన్, శ్రీ అనిత ,గూడూరు వెంకటరావు, పొన్నం సాంబశివరావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు ,కొండూరు ముత్తయ్య ,నందిపాటి జోగారావు ,పోసాని వెంకట అప్పారావు ,నర్రా శీను ,యడ్ల సాయి కృష్ణ ,తోటకూర సీతారామయ్య ,నాయుడు బాబురావు ,కాబోతు దేవదాస్, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

# పాపం పల్నాడుకు నామినేటెడ్ పదవులు రావా..!

- జిల్లాకు నామినేటెడ్ పదవుల్లో అన్యాయం
- గరం గరం గ కూటమి నేతలు
- కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి
- జెండాలు మోస్తే పదవులేవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లాలో కష్ట నష్టాలు భరించి పార్టీ జెండాలు మోసం.... నామినేటెడ్ పదవుల్లో కూడా న్యాయం దక్కలేదు.. పార్టీ నేతలకు.. నాయకులకు చెప్పి చెప్పి విసిగి వేసారి పోయాం... ఒక్క కీలకమైన పదవి అయినా పల్నాడు కి ఇచ్చారా.. వైకాపా హయాంలో ఇద్దరికీ మంత్రి పదవులు ఇచ్చారు... కూటమి అధికారంలోకి వచ్చింది..కనీసం ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదు.. పదవుల్లో పల్నాడు జిల్లాకు తీరని అన్యాయం జరుగుతోంది.. ఎవరికి చెప్పుకుంటే తమ బాధలు తీరుతాయి... వైకాపా ఐదేళ్ల పాలనలో ఆర్థికంగా... రాజకీయంగా నష్టపోయాం... దెబ్బతిన్న దేశం నాయకులు ఇప్పటికీ ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి... పల్నాడు జిల్లాపై కూటమి నేతల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఇంకా కొన్ని నామినేటెడ్ పదవులను ఇవ్వలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు కూడా అన్యాయం జరుగుతోందని జనసేన, భాజపా నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. కష్టపడి పార్టీ గెలుపుకి పనిచేశాం. మాకు ప్రాధాన్యత లేదా? అంటూ కూటమిలో భాగస్వాములైన జనసేన, భాజపా నేతలు నిట్టూరుస్తున్నారు.. ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో రాయలసీమ, కోస్తా, గుంటూరు, ప్రాంతాల కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని కీలకమైన నామినేటెడ్ పోస్టులను ప్రకటించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నా, పనిచేసే వారికే పదవులు, జెండా మోసిన వారిని గుర్తిస్తా అంటూ కాలయాపన చేస్తూ ఇంకో ఏడాది గడిపిన ఆశ్చర్యపోనవసరం లేదని కూటమి నేతలు అధినేత తీరును తప్పుపడుతున్నారు.. ఈసారి జాబితాలోనైనా పల్నాడుకు అవకాశం ఉంటుందో లేదో చూద్దాం....

ఏపీ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీ లు కూటమిగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అనేక కార్పొరేషన్లు, సంస్థలు, బోర్డులలో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తూ వస్తోంది. అయితే ఈ ప్రక్రియలో పల్నాడు జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవుల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ, వారి ఆకాంక్షలు నీరుగారిపోతున్నాయి.

నామినేటెడ్ పదవుల్లో పల్నాడుకు అన్యాయం

కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో పల్నాడుకు దక్కలేదనే చెప్పాలి. చెందిన జంగా కృష్ణమూర్తికి టీటీడీ డైరెక్టర్ పదవి దక్కింది. చిలకలూరిపేటకు చెందిన మల్లెల రాజేష్‌లు వంటి వారు పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కానీ వీరిలో ఎవరికీ ఇప్పటివరకు అవకాశం రాలేదు.

# ఘనంగా మార్కెట్ యార్డ్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

**– 400 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట మరియు రొంపిచర్ల మార్కెట్ యార్డ్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వినుకొండ రోడ్డు వద్ద ఆంజనేయస్వామి గుడి నుండి ఆర్టీసీ బస్టాండ్, మల్లమ్మ సెంటర్, గడియార స్తంభం, రైల్వే స్టేషన్ రోడ్డు, ప్రకాష్ నగర్ మీదుగా టౌన్ హాల్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు, ఇది కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పూనాటి శ్రీనివాసరావు, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మొండితోక రాణి ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ సభ్యులు కూడా తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చంనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, డిసిఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు, టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యతో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రసంగం :**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేట పోరాటాల గడ్డ. ఇక్కడ ఎప్పుడూ ఉద్యమాలు జరుగుతాయి. వైస్ చైర్మన్ ఎన్నో కేసులను భరించారు, అయినా ధైర్యంగా ముందుకు సాగారు. ఈ ప్రాంతం రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతుంది" అని అన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రసంగం టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నరసరావుపేటలో కనిపిస్తుంది. తెలుగుదేశం పార్టీ అన్నివర్గాలకు సమన్యాయం చేసే పార్టీ. చంద్రబాబును పొగడటం కులం సెంటిమెంట్ కాదు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తించడం. వైసీపీ పాలనలో రాష్ట్రం వెనుకబడింది, అయినా టీడీపీ అధికారంలోకి వచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యం చేస్తోంది" అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి మంత్రి కింజరపు

**అచ్చంనాయుడు ప్రసంగం:**

ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చంనాయుడు తన ప్రసంగంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 43 సంవత్సరాల క్రితం స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజాసేవ కోసమే పుట్టింది. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాం. కానీ, వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గుడిగా వ్యవహరించాడు. గత ఐదేళ్లలో టీడీపీ కార్యకర్తలపై ఊచకోత కోశారు, అక్రమ కేసులు బనాయించి జైళ్లో పెట్టారు. కోడెల శివప్రసాదరావుపై తప్పుడు కేసులు పెట్టి ఆత్మహత్య చేసుకునేలాగా చేశాడు. నారా చంద్రబాబు నాయుడు, తనతో సహా ఎంతోమంది టిడిపి నాయకులను జైల్లో వేశాడు. లిక్కర్ కేసులో జగన్ డబ్బులు దాచుకున్నారు. అన్ని వర్గాలను హింసించి, రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశారు" అని ఆరోపించారు. "2024 ఎన్నికల్లో 140 సీట్లు వస్తాయని ముందే చెప్పాను. తెలుగు ప్రజల ఆత్మగౌరవం పై నిర్మితమైన టీడీపీని ఎవరూ భూస్థాపితం చేయలేరు. పులివెందుల ప్రజలు కూడా జగన్‌కు కర్ర కలిపి వాత పెట్టారు. టీడీపీ సూపర్–6 హామీలను నెరవేరుస్తాం. రాష్ట్రంలో 11,000 బస్సులలో 8,500 బస్సులలో ఉచిత రవాణా అమలు చేశాం. 90% హామీలను ఇప్పటికే పూర్తి చేశాం.

పొగాకు, వ్యవసాయ సమస్యలను పరిష్కరిస్తూ, సబ్సిడీపై వ్యవసా య పనిముట్లు అందించాం. ఎన్డీఏ కూటమి అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతోంది" అని తెలిపారు. అచ్చంనాయుడు జగన్‌పై విమర్శలు కొనసాగిస్తూ, "20 00 లో రాష్ట్రం విడిపోయినప్పటికీ, 2014–19 మధ్య చంద్రబాబు పాలనలో అభివృద్ధి గురించి చెప్పుకోలేక పోయాం. జడ్పీటీసీ, కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ అక్ర మాలు చేసింది. అయినా, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో నడుస్తోంది. జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నప్పటికీ, అని పేర్కొన్నారు.

# నెల 30న విశాఖలో జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

- తెలుగు రాష్ట్రాల నుంచి 15వేల మందికి ఆహ్వానం
- భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ రోడ్ మ్యాప్
- విశాఖలో మీడియా సమావేశం లో నిర్వహించిన మంత్రి నాదెండ్ల

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 30న సాయంత్రం 3 గంటలకు విశాఖపట్నం మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 15 వేల మందికి పైగా పార్టీ నాయకులు, వీరమహిళలు, క్రియా వాలంటీర్లు హాజరవుతారని వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి 12 కమిటీలు నియమించామని, ప్రతి కమిటీలో శాసనసభ్యులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, సీనియర్ నాయకులను భాగస్వామ్యం చేశామని వివరించారు. ఈ వేదిక నుంచే పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యకర్తలకి భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తారని, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కూటమి స్ఫూర్తిని, కూటమి ప్రభుత్వ విధానాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై కార్యకర్తలకి రోడ్ మ్యాప్ ఇస్తారని తెలిపారు. మంగళవారం సాయంత్రం విశాఖపట్నం పౌర గ్రంథాలయం లో ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "జనసేన పార్టీకి 12.43 లక్షల క్రియాశీలక సభ్యత్వం ఉంది. సభ్యత్వ నమోదుకు జన నాయకులు, వీర మహిళలు, క్రియా వాలంటీర్లు అహర్నిశలు కష్టపడ్డారు. వీరందరితో సమావేశం ఏర్పాటు చేయాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు విశాఖపట్నంలో సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నాం. రెండు, మూడు రోజులుగా మా పార్టీ నాయకులు విశాఖపట్నంలోని చాలా ప్రాంతాలను పరిశీలించి చివరకు మున్సిపల్ స్టేడియంను ఖరారు చేశారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ నుంచి వచ్చే కార్యకర్తలతో ఆ రోజు పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.

**అరాచకపాలనకు ఎదురొడ్డి నిలబడ్డాం :**

ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలు పూర్తిగా నాశనమయ్యాయి. వారి అరాచక పాలనను బలంగా ఎదురొడ్డి ప్రజల పక్షాన నిలబడ్డాం. వైసీపీ అధికారంలోకి రాగానే కృత్రిమ ఇసుక కొరత సృష్టించి భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టింది. వారు ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది. వైసీపీ వచ్చిన నాలుగు నెలల్లోనే భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా పవన్ కళ్యాణ్ మద్దిలపాలెం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు లాంగ్ మార్చ్ నిర్వహిస్తే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు మన రాష్ట్రమే కాకుండా దేశం మొత్తం ఇటు వైపు చూసేలా చేశారు. అటువంటి అనుబంధం ఉన్న విశాఖలోనే కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని తలపెట్టాం. భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు వెళ్లాలి? ఎటువంటి కార్యాచరణను అనుసరించాలి. రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా పవన్ శానిర్దేశం చేస్తారు.

**ప్రజలకు మేలు చేసేలా పాలన :**

2024 సార్వత్రిక ఎన్నికలకి ముందు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని పవన్ కళ్యాణ్ ఆ రోజు ప్రకటించి కూటమికి నాంది పలికారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లారు. ఎన్నికల్లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయాన్ని కట్టబెట్టారు. 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలిపించి పార్టీకి వంద శాతం స్ట్రైక్ రేటుతో అఖండ విజయం అందించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అందించిన విజయాన్ని వారికి మరింత మేలు చేసే విధంగా పాలన చేసి చూపిస్తాం. కేంద్రం నుంచి అందుతున్న సహాయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రజల దగ్గరకు తీసుకెళ్తాం.

**చిత్తశుద్ధితో ఉన్నాం :**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో అందరికంటే ముందు డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలను కలిసి వినతిపత్రం అందించారు. విశాఖ ఉక్కు కర్మాగారం దేశంలోని మిగతా కర్మాగారాల లాగా కేవలం ఒక పరిశ్రమగా మాత్రమే చూడొద్దని, విశాఖ ఉక్కు ఆంధ్రుల ఆత్మ గౌరవం అని చెప్పారు. ఆనాడు కార్మికులతో సమావేశంలో కూడా అఖిలపక్ష నాయకులు అందరం కలిసి ఢిల్లీ వెళ్దామని పిలుపునిస్తే... ఒక్కరు కూడా ముందుకు రాలేదు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారు. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మన ప్రాంతానికి, మన బిడ్డలకు మేలు జరిగే విధంగా పవన్ అండగా నిలబడతారు. మా %ఱఅ% చిత్తశుద్దిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్, శాసనసభ్యులు చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి, తదితరులు పాల్గొన్నారు